

# భూలోక రంభ

## ★ తారాగణం ★

**: నటులు :**

| | | |
|---|---|---|
| జెమినీగణేశన్ | ... | భువనేంద్రుడు |
| చలం | ... | సుమంతుడు |
| ఆర్. నాగేశ్వరరావు | .... | వీరకేశరి |
| ముక్కామల | ... | నాగాసురుడు |
| రేలంగి | .... | వసంతుడు |
| బాబ్జి | .... | ఉద్దండుడు |
| కి. శే. జోగారావ్ | .... | వినోదుడు |
| మద్దాల | ... | కాలకేశి |
| కి. శే. బలరామ్ | .... | నల్లన్న |
| శ్రీవత్సవ | .... | కాంభోజ భూపతి |
| వెంకటాచలం | .... | గాంధార మహీపతి |
| పోలాబత్తుల | .... | మంత్రి |
| తిరువెంగడం | .... | మంత్రి |

**: నటీమణులు :**

| | | |
|---|---|---|
| అంజలీదేవి | .... | భూలోకరంభ |
| రాజసులోచన | .... | విజయపురి యువరాణి(మేఖల) |
| యం. లక్ష్మిప్రభ | .... | రాణి |
| యం. సరోజ | .... | వాసంతి |
| సీత | .... | మాయలమారి |
| రీటా | .... | మాయామోహిని |

★

**నృత్యం** :— బి. సరోజాదేవి, ఇ. వి. సరోజ

ప్లేబాక్ : జిక్కి, సుసీల, జానికి (రాధా) జయలక్ష్మి, రాణి. A.G. రత్నమాల జ్ఞానేశ్వరి. A. M. రాజా, మాధవపెద్ది, పిఠాపురం,సుబ్రమణ్యం

★

— ప్రొడ్యూసర్సు —

## యస్. సౌండప్పన్
## సి. చెన్నకేశవన్

— డైరెక్షన్ —

## యోగానంద్

★★★

**వెల 0 1 0**

# ★ భూలోక రంభ ★

1958

కథ...కాంభోజ రాకుమారుడు భువనేంద్రుడు. మంత్రికుమారుడు సుమంతుడు. ఒకనాడు ముల్లెవనానికి వేటకు వెళ్లారు. అదేరోజు, అదే సమయానికి గాంధార రాకుమారి భూలోకరంభ, విజయపురి రాకుమారి మేఖల ఆదేవనానికి విహారానికి వెళ్ళారు—అనుకోకుండా వారూవీరూకలుసుకున్నారు...విలాసమైన తెలుసుకోకుండా విడిపోయారు...తొలిచూపులో వలపు......

విజయపురి సేనాపతి వీరకేశరి, మేఖలను వివాహమాడాలని రాజును నిర్బంధించి, వినకపోతే అతన్ని హత్యచేసి రాజ్యం వశం చేసుకున్నాడు. మేఖలను చెరబట్టబోతే ఆమె తప్పించుకున్న కోయగుంపులో మారువేషం వేసుకుని మసలుతూ వీరకేశరిమీద పగ తీర్చుకోవాలని ప్రయత్నిస్తోంది.

భూలోకరంభ వివాహార్థం ఏర్పాటుచేసిన పోటీలలో భువనేంద్రుడు, వీరకేశరీ పాల్గొన్నారు. విజయుడైన భువనేంద్రుడికి, కూతురునిచ్చి వివాహం చేస్తానని రాజు ప్రకటించాడు. వీరకేశరికి అసూయరేగింది—

రేపో మాపో పెళ్ళి అనగా, ఉద్యానవనంలో విహరించే భూలోకరంభను నాగాసురుడపహరించి, పాతాళ మందిరంలో బందీచేస్తాడు. ఈవార్తవిని, భువనేంద్రుడు సుమంతుడు ఆమెను వెతకటానికి బయలుదేరుతారు. రంభను తెచ్చిన వారికి అర్థరాజ్యమిస్తానని రాజు ప్రకటిస్తాడు.

నాగాసురుడు రంభను చెరపట్టబోతే ఆమె శివలింగం అంది చేసుకుంది. నాగాసురుని ప్రయత్నాలన్నీ విఫలమైపోతై.

దారులుకట్టిపోయే భువనేంద్రుడు, సుమంతుడు మాయకొలనువద్ద ఆగుతారు సుమంతుడు భువనేంద్రుడికి ఆహారం తీసుకురావడానికి సమీపగ్రామము వెళ్ళాడు. కొలనుగట్టున, నాగాసురుడికి, భువనేంద్రుడికి యుద్ధం జరుగుతుంది. జయించిన భువనుడు మాయాముద్రిక సాయంతో పాతాళమందిరం ప్రవేశించి, రంభనుకలుసుకొని, గాంధర్వ వివాహమాడి ఆనందంగా ఉంటాడు.

ఆహారం తేబోయిన సుమంతుడు మారువేషంలో ఉన్న మేఖలనుగుర్తించి, స్నేహితునికోసం కొలనుగట్టుకువచ్చి అతనిని వెతుకుతూ ఉండగా, వీరకేశరి సేవకులు అతన్ని బంధించి, తమ ప్రభువుముందు హాజరుపెడతారు. వీరకేశరి అతన్ని చిత్రవధ చేయించి, చెరసాలలో వేస్తాడు.

రంభా ప్రణయ సంరంభంలో స్నేహితుని మరచిన భువనుడు అతన్ని జ్ఞాపకం తెచ్చుకుని ప్రతిరోజు కొలనుగట్టు దగ్గర వెతుకుతుంటాడు. ఒకనాడు వీరకేశరి అతని భృత్యులు తారసిల్లుతారు. భువనుడు వారిని ఓడించి, రంభను తీసుకుని కొలనులో ప్రవేశిస్తాడు.

వీరకేశరి మంత్రాలమారి. వెంకమ్మ మాయోపాయంవల్ల భువనేంద్రుని పాతాళమందిరంలో బందీచేసి, భూలోకరంభనుతెచ్చి విజయపురిలో చేరవేస్తాడు. అతని కోరిక సాధించుకోవడంకోసం రంభ కోరినట్లుగా 10000 మంది బిచ్చగాళ్ళకు అన్నదానాలు ఏర్పాటుచేస్తాడు.

రంభను వెతకటానికే బయలుదేరిన — — — అనే ఇద్దరు విదూషకుల సాయంతో మేఖల సుమంతుణ్ణి జైలునుంచి విడిపిస్తుంది. విదూషకులవల్ల సుమంతుడు భూలోకరంభ విజయపురిలో ఉందని గ్రహించి ఆమెనుకల్సుకోవాలని ప్రయత్నిస్తాడు. కాని విఫలుడౌతాడు.

మేఖల పూలబాలిక వేషంలో రంభను కలుసుకున్న వివరాలు తెలుసుకుంటుంది. మేఖల సుమంతుడు వజ్రాల వ్యాపారుల వేషంలో వీరకేశరి వ్రేలిన వున్న మాయాముద్రికను మార్చేస్తారు.

అన్నదానాల్లో అంతరార్థం గ్రహించిన వీరకేశరి భూలోకరంభను బలవంతపెట్టి వివాహం చేసుకోమంటాడు. గౌరిపూజకని బయలుదేరిన భూలోకరంభ, సుమంతుని సాయంతో పారిపోవాలన్ని ప్రయత్నిస్తుండగా, భటులు రంభను బంధించి తెస్తారు. సుమంతుడు పాతాళ మందిరంలో ప్రవేశించి స్నేహితున్ని తీసుకునిబయలుదేరబోతూఉండగా: మందిరంలోని మాయామోహిని రంభా భువనేంద్రులకుమూడు గండాలున్నవని. ఈదేవరహస్యం చెపితే రాయైపోతారనిసుమంతునికి జోస్యంచెప్తుంది

భువనుడు సుమంతుడు మేఖల విదూషకుల సాయంతో వీరకేశరిని వధించి మేఖలను రాణినిజేసి, కాంభోజదేశానికి బయలుదేరుతారు.

మిగతా కథ తెరమీద చూడండి.

— ★

# ★ పాటలు ★

మేఖలా పాట.

పాట నెం. 1.



చివికి చివికి పోయినదొక చిలుకా
పలుకే బంగారమాయె
అలకలు సింగారమాయె
నవ్వులాట కేమనినా
రివ్వున జను కెవ్వుమను ॥ చివికి ॥

కదలేని కలలాయె
బడలికలే బలమాయె
జడవిరులు భారమాయె
మెడసరులురులాయెనయో ॥ ॥

రంభ - మేఖలా, కొంటితనం నీ ఒంటబుట్టింది
మేఖలా - కోపించకే కోమలి, ఇంకా ఉంది...

వచ్చినదారే పోయే - నను
పిచ్చిదాన్ని చేసి
ఏదో అతని ఊరుపేరు
నాదుమనసు చూరలాడి
వచ్చినదారే పోయే - నను
పిచ్చిదాన్ని చేసి

రంభ - అతడా, అందాలదొంగ
మేఖల - ఊఁ - కనుక్కున్నావే-జాణవే, ఇంకో సందేహం
అదీ చెప్పు...?

ముళ్ళవలె పట్టుపరపు
గుచ్చుకొనేనే...
నా ఉల్లమెలగు రామచిలుక
గిల్లిచనేనే
వెన్నెలా వేసవిలా వేమనె చేసీ
ఎన్నరాని మయకమేదో ఏమునె చేసీ
ఇది ఏమానో ఎరుగముగా
ఏమిటౌనో తెలియదుగా ... చేసీ

రంభ - తెలియదు, ఎలా తెలుస్తుందమ్మా
వలపు వెఱ్ఱి తలకెక్కితే,
మేఖల - నాకా?

చిక్కనిపాల్, చెఱకూ - చెక్కెఱలూ తేనే
చేదుగ దోచెసేనె కారణమేనెమో
ఇది ఒక వ్యాధేమో వయసున మూగేనో
సరిణీ తీరునో చేరి నీ కరుణ మూరునో

పాట నెం. 2. పూజపాట

విజయము కలగాలే - వారిని
జగములు పొగడాలే చూతా

నిన్నే నమ్మితినే...
నిన్నే నమ్మితినే జననీ
నిలువవే మాదరినీ గౌరీ
దేవీ దయగనవే భవానీ
దీవనలీయగదే

దేవీ దయగనవే భవానీ
దీవనలీయగదే గౌరీ దేవి
దేవీ దయగనవే భవానీ
దీవనలీయగదే గౌరీ

వలపులు తీరాలి - వారి
చెలినై మురియాలి గౌరీ
దేవీ దయగనవే భవానీ
దీవనలీయగదే గౌరీ



పాట నెం. 3. రంభ పాట

ఈ రోజె నాదు రాజు
వలరాజు దరియు రోజు
ఫలియించె నాదు పూజ
మదిలోన అలరు మోజు
కలసేను కన్నుదోయి
వెలసేను కలల హాయి
బ్రతుకౌను వెన్నెలరేయి
కులికేను మురిసిపోయి ॥ ఈరోజె ॥

మెలరేపిపాడ, విరికన్నెలాడ, విరజాజివాడ
నెలరాలిమేడ, మనసారకూడి, మనియేము ప్రేమజగతి
॥ ఈరోజె ॥

ఆ ఆ ఆ ...... ఆ ఆ ఆ ......
లలలాల ... ... ...

పాట నెం. 4.

ఘుమ ఘుమలాడే పూవులా
ఝుమ ఝుమమూగే తేనిలా
తేమలని త్రీయని వలపుసుఖాలా
తేలగరాలా - ఓ ప్రియా ॥ఘుమ॥
విరియబూయు విరితీరు
పలువారుమీరు మెయిసౌరు
నీ వయసువారి చనుముందే



చనిమాడు సొగసులా విందు ॥ఘుమ॥
ఉన్నచోటనే బాంగరమ్మలా
మన్న లాభమేమిరా — ?
పున్నెపాపముల ఎన్ని కేలరా
కన్ను తెరచి కనవేరా— ?
కోరిచేసినారా, చేరదీయవేరా ?
మారా రారా ప్రేమనేలుకోరా ॥ఘుమ॥

పాట నెం. 5.

కలుష విధంగా, కరుణామయాంతరంగా
గంగాకలిత శిరోరంగ శివలింగా
దీనుల రోదన వినగా రాదో
మాపైన నీదయ రాదో
వేదనతోనే వేగెనో
శోధనలెన్నడు తీరేనో
నాదస్వరూపా నాగాభరణా
నరజన శుభకరణా, దేవా
కలుషవిధంగా, కరుణామయాంతరంగా
గంగాకలిత శిరోరంగ శివలింగా

పాట నెం. 6.

ఓ......ఓ......ఓఓ......హై.........
లోయలలోహాయిగోనే - కోయకులం మాది
కోయిలమ్మ మా గురువూ - మెలతేరే మాదారి
తీవెలతో పూవులతో - ఆడతాం, పాడతాం
తిరుగుతాం వనమంతా - చిరుగాలి లీలా
ఓ......ఒ ఒ ఒ...ఓ......ఒహోహో
తేనెలొలుకు విరిదానా-మాకులపు నమోనా
కోనాసింగపుకూన - మాకు చెలికానా
ఓ......ఓ......ఓహోహో......



చెలిమికి బతుకైనా - బలిచేయ వెరవమూ
వలుతీసిన విజయుడైన వెనుతీయగబోము
తగవులాటకేని - జగడానికి పోమూ
పగబూనిన హరుడైన -ప్రాణముతోపోనీము
ఓ......ఓఓఓ... ...ఓఓఓ...

పాట నెం. 7.
ఓయి ప్రేమవైదికా, శృతిలో చేరకే పలికే తీగెలా
సమశృతి మేళవించరా...
నామది దోచినా - ఓ నెరజాణా
నీపై గాలి వీచినా – తాం...వై
పలికే నీ వీణా...... ఓయి ॥
వెన్నెల విందులై విరిసేవేళా...
వినలేదా, శహనా—శోకరాగ గీతి
ఆనరా కల్యాణీ... ॥ ఓయి ॥

పాట నెం. 8.
ఓ బాబూ—
ఓ, అమ్మా—
ఎర్రగిరి వాసులమూ ఏలేలేలో, మేము
ఎరుకచెప్పి బ్రతుకుతాము-ఏలేలేలో
మారాజు పలికలో ఏలేలేలో, మా
మనసు తీరిపోవాలి-ఏలేలేలో
పచ్చబొట్టు పొడిసేనూ మావయ్యా మీకు
నొచ్చకుండ వేసేను మావయ్యా
మావయ్యోయ్—
నల్లపూసలున్నవండి నాణ్యమైనవీ-ఔనూ—
అహాఁ పెళ్లికాని పిల్లలకూ రూపులున్నవీ...
చెతురులెన్నొ చూపుతాము చూడు బాబయా.
మా బతుకు తెరువు పొట్టకొరకు పాటు బాబయా.
దండాలు దండాలు ఓ బాబయా-మీరు
దండి మగ ధీరులండి ఓ బాబయా-హై—
కోలేరు ముక్కు చూడు
కోరా మీసాము చూడు
మేలైన వన్నెకాని నీటు, గోటు, వాటం చూడు
చురుకైన సోగాడే
నా మనసూ ఉరుతేసి లాగాడే
కస్తూరి జవ్వాది పునుగు కుంకుమపూవు

పునుగు కుంకుమపువ్వూ—
ఇస్తాము సరసముగా వాడిచూసుకోండి
ఇంపైనా పుచ్చుకోండి—
వికలు:—ది ఏది?... నాకు, నాకూ చూదాం
భలే...ముందునాకూ-ఆఁ...
ముగ్గురు:- మీా మా రాజు ఏలికలో ఏలేలేలో — ఇంక
మాకుజయం కలిగాలి ఏలేలేలో —

పాటనెం. 9:

ఓ మనోహరా
జడివాన నడిసాగరానా
పడవాయె బ్రతుకీ దినానా...
లత — విధి తేని పలుకాడు చెలియా
వేగేవో నీవెందు తెలియా —ఓమనోహరీ
జడివాన నడిసాగరానా
పడవాయె బ్రతుకీ దినానా...
రంభ — ఇలవీధి ఓ మేఘమాలా
వినలేవా నాజాలి నీవూ
కుమిలేము చెరలోన మేమూ
ఏమానో నా ప్రేమ నోమూ
ఓ మనోహరా
జడివాన న... గరానా
పడవాయె బ్రతుకీ దినానా...
పుతు — కనరాని ఈ బందిఖానా
మనలేను నిను చేరలేనూ
మనకింక ఏనాడో బేలా
సుఖలీల తేలే దినాలు ప్రేమ
సుఖలీల తేలే దినాలూ
ఓ మనోహరీ
జడివాన నడిసాగరానా
పడవాయె బ్రతుకీ దినానా...

పాట నెం. 10.

దండకావని సీతయూ — కో
దండపాణి నివాసముండగ
కొండొక దినమందు రాముని
దండగోరీ శూర్పణఖ — వే
దండయానముతోడ తక్కుచు





తారుచూ అరుదెంచెనూ
తన కోరికను వివరించెనూ—
హాయ్ హాయ్ మనోహరా॥
తరుణము మనకిదిరా తాళజాల నీ బాళి
తప్పుతప్పు ఓ తరుణీ తాకరాకు నను రమణీ
పరునీ ననుగవయా పాడిగాదు పోపొమ్మా
హాయ్ హాయ్ మనోహరా...
ఓసీ కాముఖీ...
కామాంధతతో కన్నుగానక
కానిపనికి తలబూనితివా
భామవైతివీ బ్రతికిపోతివీ
పాపఫలము అనుభవించు రాకాసీ.
ఈ ప్రకారంబుగా తన అనుంగు సోదరియగు
శూర్పణఖకు జరిగిన ఘోర పరాభవంబును ఆకర్ణించిన
రావణుండూ......
రావణుండూ—
పరాక్రమంబున వడంగుచుండగ—హై
నరుండ నీవిటు పరాభవింతువురా

రఘు కులాధముడ—రాఘవ
దురాత్మా చూడరా నీగతీ—
ఓరీ, మారీచా
నీవిప్పుడే దండకావనికేగి
పసిడి లేడివై పర్ణశాలతరి మసలుచుండు నీవు
క్రోధోద్దీపిత మానసుండై, భూ
న భోంతరాళంబులు దద్దరిల్లు చండంబుగ గర్జించి...
ఓరీ రామా,
దురాత్మా చూడరా నీ గతీ
ఎరుగవు నా సంగతి...
చరాచరంబులు సురాసురులు నా
సీతా నిన్నుజూచి ...
రాముడు నిన్ను...గ ఎచ్చు
అచ్చపు మచ్చకంటి నా మహీసుతనునే
తెచ్చెదను చెచ్చెరగ ఆపై
దురాత్మా చూడరా నీగతీ...
ఈ వనమూ సరోవరమూ మనోహరమూ ఓ సఖా
నీవలెనే ఈ వనమూ విరబూచే ఈ దినము

మిముగాంచి వికాసించి సువాసించే ప్రేమలా
అహాఁ చూడ చూడు నాథా సొగసూలుమీారే
చిన్నిలేడినీ బలేగున్న లేడినీ పైడీవన్నె లేడినీ
వేడుకాయెనాధ వేగమెపోయీా తోడితెమ్మందీ
నాథా తోడితెమ్మందీ...
ఆడకున్న నాకు దానితోడాగూడి
లేదు నెమ్మదీ వేగ తెమ్మందీ
రావణా వినరా ఇట్టిదురితాలూ నీకేలామానారా
ఓరోరి కోతీ నీవెంతరా చాలూా నోరు మూసుకు
నీశ్రు గెంతరా...
సీతమ్మ నీ లంకాకగ్గిరా చెడిపోతావు ఆమెను ఒగ్గరా
ఉండారా ఓ కోతీ ఉండారా-ఇంకా చెండాడుతారని
నీ కండాలా...
రామునీ దూతటా పట్టుడీ వీనీ
రంగూామాాయగా చావగొట్టుడీ
కొట్టండీ వీనిబట్టి స్తంభానికంటగట్టి
తోకాకూా కోకాజుట్టి,
తోకాకూా అగ్గిపెట్టి...మహారాజా...

పాట నెం 11.

పురు — కలికీ నెలరాజు పలికే కలలేమొ
చిలికీ పోసే విలాసాలవేమే
చెలికానా తెలుపవే...?

స్త్రీ - వలచే హృదయాలు- మలచే మురిపాల
తలచీ సోలే ఒయారాల మేలు
అలరించే తీరదీ...

పురు — విరిసే వెన్నెలా... కురిసే హాయీా
మురిసీపోయె చెలికన్నుదోయీా
మురిపించు నా మదీ

స్త్రీ - కన్నుగీటులా పైయ్యాటలా
సరాగమూడు సంబరాల తారలు.

పురు — సొగసూ చూపులా మగనీ దాసి
బిగువు చేసీ వినోదాలు చూసే
మగనాలీ వగలవీ......

స్త్రీ - వలచే హృదయాలు మలచే మురిపాల
తలచీ సోలే ఒయారాల మేలు
అలరించే తీరదీ

పురు - జోడు వీడక వెన్నాడు నే
వశిష్టమానినీ సతీ అరుంధతీ
స్త్రీ - మాసీ పోవనీ మమకారాలా
మనియే వారి సుధా ప్రేమలీలా
మనదే ఏనాటికీ...
ఇద్దరు- మాసీ పోవనీ మమకారాలా
మనియే వారి సుధా ప్రేమలీలా
మనదే ఏనాటికీ...

పాట నెం. 12.

స్వాగతమూ ఘన స్వాగతమూ-శివ
శాంకరి సములౌ నవ దంపతులకూ... ॥స్వా॥
వన్నెల చిన్నెల అలలే జంటకు
ఎన్నడుశుభములే కలుగే యింటా... ॥స్వా॥
సిరిసంపదలా చిరు పాపలతో
చెలుముల తనరారీ మీరూ
చెలువము మీరీ చిరకాలమిలా
ప్రజలు కొలువగా వర్ధిల్లరండీ... ॥స్వా॥

పాట నెం. 13.

రారాజుల పసికూనా—పెరుగునదీ చెరలోనా
దైవములా తీరిదిలే—కనికరమె లేనిదిలే
కలగకురా నా తనయా
ఏడువకో కన్నయ్యా—వన్నె మీరు వెన్నెలలో
నన్ను చేరి ఒకనాడు—చిన్నితండ్రి మీనాన్నా
అన్నమాట పగటికలా—ఏడువకో కన్నయ్యా—
దేవతలా శోధనలో—ఆవహించే వేదనలో
మనసుమారి మీనాన్న—మరచిపోయె మనమాటే
ఏడువకో కన్నయ్యా—
జాలిగొనీ జాబిలియే—జోలపాడు దరిజేరి
కూడిరాని కాలమురా—ఏడువకో చిన్నయ్యా
ఏడువకో కన్నయ్యా—
చెందిరికా కరతాలా—అందములా పందిరిలో
కన్ను కునుకు నీటులా—కాలరీతి మారెనురా
ఏడువకో కన్నయ్యా...

★

# టెక్నీషియన్లు

సంగీత దర్శకులు .... సి. యన్. పాండురంగం
సహాయకులు .... యస్. కే. మునుస్వామి
ఆర్కెస్ట్రా .... సి. యన్. పాడురంగం పార్టీ
డ్యాన్సెస్ ... ప్రభల కృష్ణమూర్తి, కే. శే. బలరాం
మాధవన్ — శోహన్‌లాల్
సాంగ్సు రికార్డింగ్ .... V. S. రాఘవన్, (రేవతి)
యన్. రామచంద్రన్ (నరసు)
కృష్ణయ్యర్ (వాహిని)
టి. యస్. రంగస్వామి (గోల్డెన్)
డైలాగ్ రికార్డింగ్ ... ఆర్. యస్. రాజన్, (రేవతి)
సహాయకులు .... H. అబ్దుల్ షరీప్ - శ్రీనివాసులురెడ్డి

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి — జె. జి. విజయం

సహాయకులు .... H. N. శ్రీవత్సవ, షేక్ అబ్దుల్లా, కుదరత్తుల్లా
ట్రిక్సు .... వి. జి. నాయర్

ఎడిటింగ్ .... పి. జి. మోహన్
సహాయకులు .... వి. చక్రపాణి

ఆర్టు డైరెక్టర్సు ... K. మాధవన్ పిళ్లై,సోమయ్య
దుస్తులు .... వాసు, యస్. పి. సుందరం
మేకప్ .... హరిబాబు, కె. నటరాజ పెరిసామి.
స్టిల్సు .... ఆర్. వెంకటాచారి, B. A.
పబ్లిసిటీస్ .... శాంతి ఆర్ట్సు, భారత్ స్టుడియో - భక్త,
యం. ఆర్. యస్. మని, కృష్ణ
లేబరేటరీ .... విక్రమ్ స్టుడియోస్ & లేబరేటరీ ప్ర. లిమిటెడ్
ప్రాసెసింగ్ .... P. కృష్ణన్, యస్. వి. వెంకటరామన్
సహాయకులు ... T. గోపీనాధ్ - యస్. బాలకృష్ణన్
స్టంటు ... కే. శే. వి. పి. బలరామ్ - స్టంట్ సోము
స్టుడియోస్ ... రేవతి, ఫిలింసెంటర్, గోల్డెన్, నెప్ట్యూన్
ప్రొడక్షన్ ఇన్‌చార్జి... సి. జయగోపాల్ — యన్. వి. రాఘవన్.
అసిస్టెంట్ డైరెక్టర్సు: కె. వి. నందన్‌రావ్, సి. పద్మనాభన్, B. A.
స్క్రీన్‌ప్లే .... కే. శే, కె. రామ్‌నాథ్
మాటలు, పాటలు .... యస్. వి. రామానుజం.లB. SC.
... (సముద్రాజూనియర్)

★